**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# దేవుని చేతిలో ఒక మనిషి

## (ONE MAN IN THE HANDS OF GOD)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

000000000

# దేవుని చేతిలో ఒక మనిషి

## (ONE MAN IN THE HANDS OF GOD)

### పరిచయము

దేవుడు ''నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడని'' మలాకి 3:6 మరియు హెబ్రి. 13:8 లో స్పష్టముగా చెప్పబడు చున్నది. ఆయన మార్పు లేని దేవునిగా ఉన్నట్లే ఆయన మాట కూడ మార్పు లేనిదై యున్నది. మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును అనియు బైబిలు మనకు తెలుపుచున్నది.

ఒక్కొక్క కాలమందును ముఖ్యముగా ఈ చివరి కాలమందును, ఆయన యొక్క మాటలను బయలుపరచుటకు దేవుడు వాడిన విధమును ఈ చిన్న పుస్తకము మనకు వివరించు చున్నది.

ప్రవక్తలు దేవుని వాక్యమును బయలుపరచు సాధనములని బైబిలు బహిరంగముగా చెప్పుచున్నది. దేవుని వాక్యమును ముందుగా తెలుపు మనిషి మాత్రమే దేవుని వాక్యములో చెప్పబడు ప్రవక్తయగును. ప్రవక్తలు దేవునికి బదులుగా మాట్లాడిరి. ప్రవక్తల సేవ ముఖ్యమైనదిగా ఉన్నందున II దిన వృత్తాంతములు 20:20 లో ''. . . ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి, అప్పుడు మీరు కృతార్థు లగుదురని'' చెప్పుచున్నది. మరియు ''తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు'' అని ఆమోసు 3:7 లో చెప్పబడుచున్నది.


ఈ చిన్న పుస్తకపు మెదటి భాగము ఈ చివరి దినములకు వాగ్దానము చేయ బడిన ప్రవక్తను గురించి ప్రవచింపబడిన ప్రవచనములను ఒక్కొక్కటిగా ఎత్తి చూపు చున్నది. దీని రెండ భాగము దేవుని ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క వధువుగా సిద్ధపడి ఎత్తుకొనుటలో భాగముగా ఉండునట్లు వారిని సిద్ధపరచు కార్యక్రమము ఒక మనిషి ద్వారా ఏ విధముగా నెరవేరినదని తెలుపు చున్నది.

ఈ కాలమందు దేవుడు చేయు కార్యముల బయలు పాటును దేవుడే మీ కనుగనుగ్రహించున గాక.

**పరిశుద్ధ గ్రంథ విశ్వాసుల సమైక్యము.**

(Bible Believers Association)

"వారు సిగ్గుమాలిన వారున కఠిన హృదయులునై యున్నారు. వారి యొద్దకు నేను పంపుచున్నాను. వారు తిరుగుబాటు చేయు వారు గనుక వారు వినినను వినక పోయినను తమ మధ్య ప్రవక్త యున్నాడని వారు తెలిసికొనునట్లు, ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడని నీవు వారికి ప్రకటింప వలెను."



(యెహెజ్కేలు 2:4,5)

"తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు." (ఆమోసు 3:7)



సహో॥ బ్రానము తలకు పైగా కనబడు ఈ ఆశ్చర్యమైన వెలుగుతో కూడిన చిత్రపఠము వాషింగ్టన్ డి. సి లో ఉన్న కాంగ్రెసు గ్రంథాలయ మందు కనబడు చున్నది. ఈ చిత్రమును తీసిన సహో. అయర్స్ అను వ్యక్తి సహో. బ్రానమునకు వ్యతిరేకముగా మాట్లాడు ఒక సంఘ బోధకుని ఆదేశముపై ఈ చిత్రమును తీసెను. అయితే ఆయన తీసిన అన్ని పఠములలోను ఇది మాత్రమే మిగిలినది (మిగిలిన చిత్రములు ఫిలిము నందు పడలేదు)

దీనిని "నెగటివ్" దస్తావేజులను పరీక్షించు జార్జిలేస్ అను అధికారికి పంప బడినది. ఆయన తన పరిశోధన శాల యందు ఈ నెగటివ్‌ను పరీక్షించి ఇది పరిపూర్ణముగా సత్యమైనదని అధికార పూర్వముగా తెలిపెను. ఈ స్వల్పమైన సేవకుడు తెచ్చిన నిజమైన పరిశుద్ధ వర్తమానము ఈ తరము వారిలో ఆయన ఈ సంతానమునకు లోకమంతటను వెళ్ల వలెనను ఉద్దేశ్యముతో దేవుడు ఆయనను నిరూపించ చేపట్టిన విధముగా ఇది ఉన్నది.

**"సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట వెవిగలవాడు వినును గాక"** (ప్రకటన 3:22)

ఎత్తున కనబడు ఈ మేఘము 1963 సం॥లో మే నెల 17 వ తేదిలో వెలువడిన ''లైఫ్'' పత్రిక ద్వారా ''మర్మ వృత్తము'' అని తెలుపబడినది. అది నేటి వరకు ఈ ప్రపంచ జ్ఞానులకు మర్మముగానే మిగిలి పోయినది. ఎందుకనగా అది 26 మైళ్ల ఎత్తున కనబడినది. అంత ఎత్తున నీటి బిందువులు ఉండుటకు వీలు లేదు.

ఈ మర్మము యొక్క **సత్యమును** దేవుని వాక్యమందు తెలుపబడినప్పుడు దానిని సత్యమని విశ్వసించుట ద్వారా మీరు గ్రహించ గలరు. ఈ పుస్తకమందు వ్రాయబడిన కార్యములను మీరు శ్రద్ధగా చదువవలసి యున్నది. పరిశుద్ధాత్మ దేవుడే ఈ సత్యమును మీ హృదయములందు స్థిరపరచును గాక.



అమెరికాలోని ''అరిజోనా'' అను స్థలమందు ఆకాశములో మేఘమనునది లేని దినమందు ఈ మేఘ ఏర్పడినది. అదే సమయములో అదే స్థలమందు ఆకాశములో ఒక స్వల్ప సేవకుడైన విలియం బ్రానమును దేవుని ఏడుగురు దూతలు సంధించిరి. ఆ ఏడుగురు దూతలు ఆయనను విడచి వెళ్లినప్పుడు, మనుష్య కుమారుని పోలికలో ఒక మేఘము ఏర్పడినది. ఆయన తలయు, తల వెండ్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమవంత ధవళముగా ఉండెను. (ప్రకటన 1:14)

ఒక వేళ యేసు లూక 21:27,28 లో చెప్పినట్లు ఇది ఆయన రాకడ యొక్క చివరి **సూచనగా ఉన్నదేమో!** అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను మేఘా రూఢుడై వచ్చుట చూతురు. ఇవి జరుగునారంభించి నప్పుడు మీరు ధైర్యము తెచ్చుకొని మీ తలలెత్తి కొనుడి. మీ విడుదల సమీపించుచున్నదనెను. (లూక 21:27,28)

# మన తరమునకు ఒక నిజ ప్రవక్త

## (A TRUE PROPHET TO OUR GENERATION)

ప్రతి తీవ్ర క్రైస్తవుడు, ఈ ఘడియను తెలిసిన వాడై, ఇప్పటికే ఎంతో ఆలస్యమై పోయినదని ఎరిగి యున్నాడు. త్వరలో మన ప్రభువైన యేసు మధ్యాకాశములో ఆయన వధువును కలిసికొనబోవు చున్నాడనియు (I థెస్స 4:17) ఎరిగి యున్నాడు. అనేక ప్రజలకు ఇంకనూ తెలియనిది ఏదనగా మన ప్రభువు యొక్క మొదటి రాకడను సూచించుచూ, బాప్తిస్మమిచ్చు యోహాను ఎలా వచ్చెనో అలాగే క్రీస్తు యొక్క రెండవ రాకడను, ముందు గుర్తెరుగునట్లు ఏలీయా యొక్క ఆత్మను కలిగిన ఒక ప్రవక్త రావలసి యున్నది. బహుశా ఇప్పుడును ప్రపంచములో అనేక అబద్ధ బోధకలున్నారు. వారు అనేకులను తప్పు త్రోవలకు నడిపించు చున్నారు. (మత్తయి 24:11-24 ) అయితే అబద్ధపు ప్రవక్తలు ఉండెదరని చెప్పిన ఆ దేవుడే, ఒక నిజ ప్రవక్త వచ్చుననియు చెప్పెను.

మలాకి 4 లో ఈ ప్రపంచపు అంతమును గురించి చెప్పబడినది. అక్కడ దేవుడు సెలవిచ్చినదేమనగా ''ఇదిగో యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహా దినము రాక మునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి, దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయము

లను పిల్లల తట్టును, పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును.'' (మలాకి 4:5-6) ఈ వచనము రెండు సమ్మిళిత అర్థములు కలిగి ఏలీయా యొక్క రెండు వేర్వేరు రాకడలను సూచించు చున్నది. బాప్తిస్మమిచ్చు యోహానును గురించి ఒక దూత పలుకునప్పుడు (లూకా 1:17) ''అతడు ఏలీయా యొక్క ఆత్మతోను, శక్తితోను ఆయనకు ముందుగా వెళ్లుచూ తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను, నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును ప్రభువు కొరకు ఆయత్త పడి యున్న ప్రజలను సిద్ధపరచుటకై.'' అని వ్రాయబడినది. ఆ దూత, పిల్లల హృదయములను తండ్రుల తట్టునకు త్రిప్పుటకు వచ్చుచున్న యోహానును గురించి చెప్పుటలేదు. ఎందుకనగా మలాకి 4:6 ఆనాటి యోహానుకు చెందినది కాదు.

అక్కడ యేసు చెప్పిన దేమనగా బాప్తిస్మమిచ్చు యోహాను ఏలీయాగా ఉన్నా డనెను. అది నిజము. ''యోహాను వరకు సమస్త ప్రవక్తలును, ధర్మ శాస్త్రమును ప్రవచించుచు వచ్చిరి. అంగీకరించుటకు మనస్సుంటే రాబోవు ఏలీయా ఇతడే'' (మత్తయి 11:7-14) అయితే యోహాను 1:19-21 త్రిప్పి చూచిన యెడల ''నీవెవడవని అడుగుటకు యూదులు యెరూషలేము నుండి యాజకులను లేవీయులను యోహాను నొద్దకు పంపినప్పుడు అతడిచ్చిన సాక్ష్యమిదే. అతడు ఎరుగుననక ఒప్పు కొనెను; – క్రీస్తును కానని ఒప్పుకొనెను. కాగా వారు – మరి నీవెవరవు? నీవు ఏలియావా? అని అడుగుగా అతడు కాననెను.

బైబిలు తనకు తానే వ్యతిరేకించునా? అలా జరుగనే జరుగదు. రోమీయులను నాశనము చేసి, ఇశ్రాయేలీయులను ప్రపంచముపై రాజులుగా చేయుటకు, యూదులు వారి మెస్సీయా కొరకు ఎదురు చూచుచున్నారు. ఆ మెస్సీయాను ముందెరుగుటకు శక్తితో వచ్చు ఒక ఏలీయాను కూడ ఎదురు చూచుచున్నారు. అయితే యోహాను చెప్పునదేమనగా – నేను ఆ ఏలీయాను కాదు. ఎందుకనగా ఆయన ''యెహోవా మహా భయంకర దినమునకు'' ముందు పంపబడలేదు. ''అప్పుడు వారతనితో నీవెవరవు? మమ్ము పంపిన వారికి మేముత్తరమియ్య వలెను గనుక నిన్ను గూర్చి నీవేమి చెప్పుకొననున్నావని అతని నడిగిరి. అందుకతడు – ప్రవక్తయైన యెషయా

చెప్పినట్లు నేను – "ప్రభువు త్రోవను సరాళము చేయుడి" అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒక శబ్దమని చెప్పెను. (యోహాను 1:22-23) యోహాను తానెవరో బాగుగా ఎరిగిన వాడై తనను యెషయా 40:3 నకు పోల్చుకొనెను.

క్రీస్తు తానే మలాకి 4:5-6 ను ఏలీయా యొక్క రెండు రాకడలుగా విభజించెను. మరియు యేసు తన శిష్యులతో బాప్తిస్మమిచ్చు యోహానే ఏలీయా అని మత్తయి. 11 లో చెప్పెను. ఆ తరువాత (మత్తయి. 17) వారు కలవరపడిరి. అంతట ఆయన శిష్యులు – ఈలాగైతే ఏలీయా ముందుగా రావలెనని శాస్త్రు లెందుకు చెప్పు చున్నారని ఆయన నడిగిరి. అందుకాయన ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టునను మాట నిజమే; అయినను ఏలీయా యిది వరకే వచ్చెను; వారతనిని ఎరుగక తమ కిష్టము వచ్చినట్లు అతని యెడల చేసిరి." అని చెప్పెను. అప్పుడా శిష్యులు బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి ఆయన తమతో చెప్పెనని గ్రహించిరి. (మత్తయి 17:10-13 ) 11. వచనమును శ్రద్ధగా పరీక్షించుడి. అక్కడ యేసు చెప్పినదేమనగా ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టునను మాట నిజమే; (భవిష్యత్ కాలమును గమనించుడి, ఈ ఏలీయా ఇంకనూ రాలేదు) బాప్తిస్మమిచ్చు యోహాను సమస్తమును చక్కపెట్టెనా? ప్రభువు కొరకు ఆయత్తపడి యున్న ప్రజలను సిద్ధపరచెనే గాని సమస్తమును చక్కబెట్టలేదు. అయితే భవిష్యత్తులో ఒక ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టు ననెను. ఇప్పుడు అపొస్తలుల కార్యములు 3:19-21 చదువుడి. అక్కడ పేతురు యేసు క్రీస్తును గురించి మాట్లాడు చున్నాడు, "– ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును, మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారు మనస్సు నొంది తిరుగుడి." అందువలన మనము ప్రేమించు ప్రభువు అంతవరకు పరలోక వాసియై యుండుట అవశ్యకము మరియు ఏలియా సమస్తమును చక్క పెట్టునని యేసు చెప్పెను. 1+1=2 ? అట్లయిన ఈ ఏలీయా యొక్క సేవ ఎంతో అవసరమైనది.

మత్తయి – 24:37-39 యేసు ఇలా చెప్పెను. "నోవహు దినములు ఎలాగుండెనో మనుష్య కుమారుని రాకడయు అలాగే ఉండును. మంచిది. నోవహు

దినములలో ఎట్లుండినది? దేవుని వాక్యమును గురించిన పూర్తి గ్రుడ్డితనము ఆనాటి ప్రజలలో ఉండినది. అందు వలన వారు బుద్ధిహీనులుగా నటించారు. అప్పుడు దేవుడు ప్రవక్తయైన ఒక మనిషిని పంపాడు. అతడు ఒక వవర్తమానముతో వచ్చాడు – ''మీరు రక్షించబడునట్లు ఓడలోకి రండి'' ఏలీయాను ఈ కడవరి దినములలో ఈ భూమిపై పంపని యెడల సత్యము నీట కలసి ఈ లోకములో మిళితమై పోవుట ద్వారా భూమిని శపించవలసి యుండునని దేవుడు సెలవిచ్చెను.

ఈ ఏలీయా వర్తమానము ఏదనగా ''మీరు రక్షింపబడునట్లు క్రీస్తు లోకి రండి. జ్ఞాపకము చేసికొనుడి. క్రీస్తు వాక్యమై యున్నాడు (యోహాను 1:1,14, I యోహాను 5:7) దేవుని వాక్యము తారుమారు చేయబడి, మార్చబడి, ఈ నాటి వరకు కాలములలో నశించి 900 లకు పై బడిన సంస్థలు ప్రపంచములో ఏర్పడి, వాక్యమునకు నిజ అర్థమును మేము కలిగి యున్నామని చెప్పుకొనుచున్నారు. అయితే సత్యము చక్కపర్చ బడుననని దేవుడు వాగ్దానము చేసి యున్నాడు. ఇది నిజమునకు మలాకి 4:6 చెప్పుచున్న ఆశ్చర్యమైన భాషగా ఉన్నది. యోహాను తండ్రుల మనస్సు పిల్లల తట్టుకు త్రిప్పునని ఆ దూత చెప్పెను. ఆ తరువాత ఆ నాటి సిద్ధాంతవాద యూద మత తండ్రుల హృదయములను, యేసు క్రీస్తు యొక్క నూతన విశ్వాసము వైపుకు త్రిప్పెను. ఎందుకనగా ఆనాడు క్రీస్తును వెంబడించిన వారు ఆత్మీయ పిల్లలుగా ఉన్నారు. ఆ పిల్లలు ఆత్మీయముగా ఎదిగి అపొస్తలుల తండ్రులయ్యారు. దేవుడు తన సంఘమును కట్టుటకును క్రొత్త నిబంధనను వ్రాయుటకు వారిని ఉపయోగించాడు. అయితే ఈనాటి సంఘములు ఆ ఆది పునాది నుండి తొలగిపోయినవి. (ఎఫెసి 2:19-20) వారి సంస్థల తలంపుల సిద్ధాంతముల వైపుకును, మానవ కల్పిత వేదాంత విధానములకు మరలినందున మన కండ్ల ఎదుట సత్యము మరుగై పోయినది. ఈనాడు వందలాది తత్వములతోను లక్షల కొలది అభిప్రాయములతో నిండి పోయినది. ఈ చివరి కాలపు ఏలీయా ఈ నాటి పిల్లల మనస్సును ఆ నాటి అపొస్తలుల తండ్రుల తట్టుకు త్రిప్పును. ఈ చివరి కాలపు పిల్లలమైన మన హృదయములను అతడు మన అపొస్తలుల తండ్రుల తట్టుకు త్రిప్పుచు మన విశ్వాసము, మన సిద్ధాంతమును వారితో కలిసిపోవునంతగా త్రిప్పును.

క్లుప్తముగా ఈ ఏలీయాను ప్రకటన గ్రంథము ద్వారా చిత్రించెదము. రెండు, మూడు అధ్యాయములలో ఆసియాలోని ఏడు అన్య సంఘములకు ఏడు ఉత్తరములను యేసు క్రీస్తు ప్రభోదించు చున్నాడు. ఈ సంఘములలో ఒక్కొక్కదాని పరిస్థితుల జాబితాను మనము గమనించుటకు సంఘ చరిత్రను చదువ వలసి యున్నది. అక్కడ ఒక్కొక్క ఉత్తరము రాబోవు సంఘమునకు ప్రవచనముగా ఉన్నదని గ్రహించ గలము. ఎందుకనగా ఆ ఉత్తరములు ఆ తరువాత వచ్చిన అన్య సంఘ కాలములకు పోల్చబడి 6 కాలములలో ముందుకు వెళ్లినవి. ఈనాడు మనము 7 వ లేక లవొదికయ సంఘ కాలములో ఉన్నాము. ప్రకటన 3:14-22. అక్కడ ప్రతి సంఘ కాలమునకు ఒక దూత ఉండుటను చూడగలము. (Rev. 1:16, 20; 2:1, 8, 12, 18; 3:1, 7,14) దూత అను పదము నిజమునకు "వర్తమానికుడు" అను అర్థమిచ్చునదై యున్నది. మరియు పరలోకపు జీవిని ఎల్లప్పుడూ గుర్తించునదిగా అది లేదు. (గలతీ 4:14; ప్రకటన 20:8-9) ఇవి భూ సంబంధ సంఘముల్లై యున్నందున ఆ దూతలును భూసంబంధమైన వారుగా ఉన్నారు. అందువలన ప్రతి సంఘ కాలము ఒక దూతను కలిగి యుండినది. లేక వర్తమానికుని కలిగి యుండినది. అపొస్తలుడైన పౌలు మొదటి లేక ఎఫెసు సంఘకాల వర్తమానికునిగా ఉన్నాడు. (ప్రకటన 2:1; అపొ. కార్యములు 9:15, 13:46-49; రోమా 11:13, 15:15-16, గలతీ 1:11-12; 2:6-8; ఎఫెసీ 3:1-8; II తిమోతీ 1:11 ) 7 వ. సంఘమునకు సంబంధించి మనము చదువగా లవొదికయలో ఉన్న దూతకు (వర్తమానికునకు) ఈలాగు వ్రాయుము . . ." (ప్రకటన 3:14) ఈ కాలపు విశాల, ధనిక సంస్థాగత విధానాలను యేసు తీవ్రముగా ఖండించు చున్నాడు. వారు దరిద్రులై, గ్రుడ్డివారుగా, దిగంబరులై ఉన్నను దానిని ఎరుగకున్నారు! 20 వ వచనములో క్రీస్తు తన స్వంత సంఘము నుండి త్రోసివేయబడుటను చూడగలము. ఆయన వెలుపల నిలిచి : నిజముగా ఆకలిగొన్న కొద్దివారిని, దేవునితో నడచుటకు దాహము గల వారిని పిలచు చున్నాడు. ఈ 7 వ సంఘకాలము చివరిదై యున్నందున, యేసు తన వధువు కొరకు వచ్చుటకు ముందు ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టవలసి యున్నందున, ఏలీయా ఆత్మ గల ఆ మనిషి ఏడవ సంఘ కాల వర్తమానికునిగా ఉండుటను మనము చూచు చున్నాము.

అతడు ఒక ప్రవక్తయైన వర్తమానికునిగా ఉన్నాడు. బాప్తిస్మమిచ్చు యోహాను కూడ ఒక ప్రవక్తయైన వర్తనికుడై యుండెను. (లూక – 7:24-27). అందువలన ప్రకటన 3:14-22 ఏలీయా యొక్క వర్తమాన భాగమై యున్నది.

ఇప్పుడు ప్రకటన 10:7 ను గమనించుడి. – "అయితే ఏడవ దూత పలుకు దినములలో, అతడు బూర ఊదబోవు చుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను." ఈ వచనము ప్రకారము ఆ 7 వ. సంఘ కాల వర్తమానికుడు మన తలంపులలో ఉన్న సమస్తమును వెలికి తెచ్చువాడై యున్నాడు. బైబిలు పేజీలలో యుగాలలో మరుగు చేయబడిన సత్యములను దేవుడు ఆయనకు బయలుపరచును. ఆ విధముగా అతడు దేవుని మర్మమును పూర్తి చేయుచు ముగించు చున్నాడు. చివరకు ఆయన (దేవుడు) తన ప్రవక్తలకు బయలుపరచునంత వరకు అది వెళ్లు చున్నది.. ఈ సందర్భము దానియేలుతో ఒక మానవుడు మాట్లాడిన దానికి సంబంధించినది "ఓ దానియేలు, ఈ మాటలను మరుగు చేసి అంత్యకాలము వరకు ఈ గ్రంధమును ముద్రింపుము." (దానియేలు 12:4,8,9) అందువలన దానియేలుకు కలిగిన ఆ దర్శనము మన కాలములో నెరవేర వలసి యున్నది. "తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు. (ఆమోసు 3:7). ఈ ఏలీయా మరికొన్ని సత్యములను బయలుపరచు వాడై యున్నాడు. మొదటిగా పరిశుద్ధుల రూపాంతరపు మర్మము (I కొరి. 15:51-54) క్రీస్తు వధువైన సంఘ మర్మము (ఎఫెసీ 28-32) దైవత్వము యొక్క ( I తిమో 3:;11) మర్మము. అక్రమ రహస్యము (II థెస్స 2:6-12) మహా బబులోను రహస్యము, అది వేశ్యలకు తల్లి, భూమి యొక్క అపవిత్రత (ప్రక 17). మొదలగునవి.

మీరు ఈ చివరి కాలపు వర్తమానికుడైన ఏలీయాను అతని వర్తమానమును అంగీకరించుట అవసరమై యున్నదని చూచుటకు ప్రారంభించారా? యేసు ఇలా సెలవిచ్చెను. ప్రవక్తయని ప్రవక్తను చేర్చుకొనువాడు. ప్రవక్త ఫలమును పొందును. (మత్తయి 10:41) నేను పంపిన వానిని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును

(యోహాను 13:20) నీవు యేసును ప్రేమించుచున్నానని చెప్పుకొనుచు, ఆయన పంపిన ప్రవక్తను ఎలాగు నీవు నిరాకరించ గలవు?

నీవు ఊబిలో నిలచి యున్నావేమో? ఎందుకైనను జాగ్రత్తగా ఉండుము. ఒక వేళ ఆ పరిసయ్యుల వలె నీవును మతపు ఆత్మను గలిగి గతములో జరిగిన దానిని నమ్ముచూ వారి కండ్ల ఎదుట జరుగిన దానిని నిరాకరించినట్లు జరుగనేమో! యేసు స్పష్టపరచిన ఆ గ్రుడ్డి వానిని దూషించుచు, నీవు వాని శిష్యులలో ఒకడవు. మేము మోషే శిష్యులము. దేవుడు మోషేతో మాట్లాడెనని ఎరిగి యున్నాము. అయితే వీడెక్కడి నుండి వచ్చెనో యెరుగమని చెప్పి వానిని దూషించిరి. (యోహాను 9:28-29) ఈ భక్తిహీనులను గురించి యేసు ఇలా చెప్పెను. "మీరు మోషేను నమ్మినట్లయిన (నిజముగా నమ్మినట్లయిన!) నన్నును నమ్మి యుందురు. ఎందుకనగా అతడు నన్ను గురించి వ్రాసెను. (యోహాను 5:46) ఆ విధముగానే మనము నిజముగా యేసును నమ్మిన వారైయుంటే, ఈ చివరి కాలములో ఆయన పంపిన ఏలీయాను మనము నమ్ముదుము. ఎందుకనగా యేసు అతనిని గురించి చెప్పెను. క్రీస్తు కూడా పరిశయ్యులతో ఇలా చెప్పెను. మీ తండ్రి వాక్యము మీలో నిలచి యుండ లేదు. ఎందుకనగా ఆయన పంపిన వానిని మీరు నమ్మలేదు. (యోహాను 5:38) ఓ, క్రైస్తవులారా, ఆయనను గుర్తించినప్పుడు ఈ ఏలీయాను నమ్ముదుము. నోవహు వర్తమానమును నిరాకరించిన వారందరును జలప్రళయములో నశించిరి. జ్ఞాపకము చేసికొనుడీ, దేవుని ప్రవక్తను నిరాకరించుట, దేవుని నిరాకరించుటయే ( I సమూ 8:4-7; నిర్గమ 16:2,8 )

అయినను అనేకులైన ప్రజలు ఈ ప్రవక్తయైన వర్తమానికుని నిరాకరించెదరు. అదెల్లప్పుడు ఆ విధముగానె జరుగును. అనేక ప్రవక్తలు వారి దినములో అధికమైన ప్రజలచే అంగీకరించబడలేదు. (మత్తయి 5:11,12; అపొ. కార్య 7:51,52) నోవహు దినములలో లక్షలాది ప్రజలలో 7 గురు మాత్రమే అంగీకరించారు. మోషేకు వ్యతిరేకముగా ఆ నాటి ఇశ్రాయేలు ప్రజలు సణుగులను కొనసాగించారు. సమూయేలును ఆ నాటి ప్రజలు నిరాకరించారు. ఏలీయాను ఎంతగా అసహ్యించు

కొన్నారనగా, దేవుని ప్రేమించు వారిలో తాను ఒక్కడే మిగిలానేమోనని తలంచాడు. ఇర్మియాను చూచి నవ్వుచూ వచ్చారు. యేసు ఇలా చెప్పెను, "ఓ యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును, నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్లతో కొట్టుచు ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికేలాగు చేర్చుకొనునో అలాగే నేనును నీ పిల్లలను ఎన్నో మారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని, మీరు ఒల్లక పోతిరి . . . (మత్తయి 23:34-37) ఈ చివరి కాలపు ఏలీయాను గురించిన లేఖనములన్నియు నెరవేరినవి. ఎంతగానో అది వినయముతో కూడినదై సాధారణమైనదిగా ఉండినను అనేకులు దానిని తప్పిపోవుదురు. [ఉదాహరణకు : బాప్తిస్మమిచ్చు యోహాను సేవను గురించిన లేఖన భాగములను చదువుడి (యెషయా 40:4-) ఆ తరువాత మత్తయి 3:1-12 వరకు చదువుడి)

అయితే ఈ భూమిని ఆవరించి యున్న అనేక అబద్ధ ప్రవక్తల మధ్య ఈ నిజ ప్రవక్తయైన వర్తమానికుని ఏ విధముగా కనుగొనగలము? అందుకు యేసు ఇలా చెప్పెను. "వారి ఫలముల వలన మీరు వారిని కనుగొనగలరు" (మత్తయి 7:15-20) వారి వరముల ద్వారాను, సూచక క్రియల ద్వారాను మాత్రము కాదు, ఎందుకనగా అనేకులు యేసు క్రీస్తు నామములో సూచనలను, ఆశ్చర్య కార్యములను చేయుదురు. అయినను అక్రమము చేయు వారుగా వారు ఉన్నారు. (మత్తయి 7:22,23: మార్కు 13:22: ద్వితి 713:1-3) అబద్ధ ప్రవక్తలు గొఱ్ఱెల వలె కనబడెదరు. (మత్తయి 7:15)

అబద్ధ ప్రవక్తలు అంతటను అంగీకరించబడి, ప్రేమించబడి, మెచ్చుకొనబడుచు అందరిచే గొప్పగా మాట్లాడబడుదురు! (లూక 6:24:) అబద్ధ ప్రవక్తలు అనేకులను దారి తప్పించెదరు. ఎందుకనగా వారు మాట్లాడునది సత్యమైనప్పటికిని, వారు సిరిని ప్రేమించి వెంటాడు వారిగా ఉందురు. (II పేతురు 2:1-3:) అబద్ధ ప్రవక్తలు ప్రజలను అసత్యమును నమ్మునట్లు చేయుదురు. (యిర్మియా 28:15:) "సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు – మీకు ప్రవచనములను ప్రకటించు ప్రవక్తల మాటలను ఆలకింపకుడి, వారు మిమ్మును భ్రమపెట్టుదురు.

వారు, నన్ను తృణీకరించు వారితో, మీకు క్షేమము కలుగునని యెహోవా సెలవిచ్చె నినియు; ఒకడు తన హృదయ మూర్ఖత చొప్పున నడవగా వారితో – మీకు కీడు రాదని చెప్పుచు, యెహోవా ఆజ్ఞనుబట్టి మాటలాడక తమకు తోచిన దర్శనమును బట్టి పలుకుదురు." (యిర్మీయా 16,17:) అబద్ధ ప్రవక్తలు "ప్రభువు యొక్క సరాళ మార్గమును చెరిపి వేయుదురు" (యిర్మీయా 13:10) వారు శక్తి గలిగి యున్నను, దేవుని నిజ ప్రవక్తతో పోల్చినట్లయిన నిలువలేరు. (అపొ. కార్య 13:6-12, నిర్గమ 7:8-12) అయినను వారి మార్గములు అధిక మోసకరమైనవి (యిర్మీయా 23:9-32; యెహెజ్కేలు 13) అబద్ధ ప్రవక్తలు, నిజ ప్రవక్త వలె క్రియలు చేయుదురు. అయితే ఎన్నుకొనబడిన వారు మాత్రము మోసపోరు. (మత్తయి 24:24; II దిన వృ. 18: యిర్మీయా. 28)

చివరిగా ఒక్క పరీక్ష ఉన్నది. దేవుడిలా సెలవిచ్చు చున్నాడు, "మరియు – ఏదొక మాట యెహోవా చెప్పినది కాదని మేమెట్లు తెలిసికొనగలమని మీరనుకొనిన యెడల, ప్రవక్త యెహోవా నామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగక పోయిన యెడలను నెరవేరక పోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు, ఆ ప్రవక్త అహంకారము చేతనే దాని చెప్పెను గనుక దానికి భయపడవద్దు." (ద్వితి. 18:21-22) ఆ విధముగనే ఒక నిజ ప్రవక్తను చెప్పవలసి యున్నది. ప్రభువు నామమున అతడు ప్రవచించినప్పుడు, అది నెరవేరును. (యిర్మీయా 28:9 :ని చూడండి) ఈ చివరి కాలపు ఏలీయా "యెహోవా సెలవిచ్చినదేమనగా" అని చెప్పును. అతడు ఆ విధముగా ఏ ఒక సిద్ధాంతమునైనను "యెహోవా సెలవిచ్చిన దేమనగా" అని చెప్పినప్పుడు, అది ఖచ్చితముగా లేఖనములతో సరిపోయెను. అతడు "యెహోవా సెలవిచ్చునదేమనగా" ఈ కార్యములు జరుగునని చెప్పునప్పుడు, అతడు చెప్పినట్లే అది జరిగెను. ఏ ఒక్కసారియైనను అది తప్పిపోయిన యెడల అతడు ప్రవక్త కానేరడు. ఎందుకనగా ఏ ప్రవక్తయైనను, యెహోవా సెలవిచ్చిన దానిని చెప్పునప్పుడు, దేవుని వాక్యము తప్పిపోదు. అభిషేకము క్రింద నున్న ప్రవక్త మాటలు తన స్వంత మాటలు కావు. అవి దేవుని మాటలుగా వున్నవి ( I: పేతురు 1:20,21:)

ఇప్పుడు బాప్తిస్మమిచ్చు యోహానును గురించి యేసు చెప్పినదేమనగా "ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టునను మాట నిజమే; అయినను ఏలీయా ఇది వరకే వచ్చెను; వారతనిని ఎరుగక తమ కిష్టము వచ్చినట్లు అతని యెడల చేసిరి." (మత్తయి 17:12,73) క్రీస్తు దినములో ప్రతి ఒక్కరు ఏలీయా వచ్చునని ఎదురు చూచు చుండిరి. అయినను అతను వచ్చి వెళ్లిపోయెను. వారు అతనిని ఎరుగక తప్పిపోయారు! అదే విధముగా మెస్సీయా కొరకును ఎదురు చూచారు. అయినను ఆయన వచ్చి వెళ్లి పోయాడు. వారాయనను చూచుటకు తప్పిపోయారు. అదే విధముగా ఈ చివరి కాలపు ఏలీయా వచ్చి వెళ్లిపోయినప్పుడు ప్రజలలో అనేకులు తప్పి పోవుదురనుటలో ఆశ్చర్యమున్నదా? దేవుని యెదుట మోకరించి ప్రార్థించునట్లు అది మనలను చేయుచున్నది. ఎందుకనగా సమయము గడచిపోయినది మన మెరిగి యున్నాము – మన ప్రభువు వచ్చు సమయము సమీపమైనది. బహూశా ఈ ప్రవక్త యైన వర్తమానికుని గుర్తించినంత మాత్రమున అతడు ఎవరిని రక్షించడ. ఎందుకనగా చిందించినబడిన యేసు రక్తము నందు విశ్వసించుట ద్వారానే రక్షణ వచ్చుచున్నది. అయినను, మన మీ ప్రవక్త వర్తమానమునకు చెవి యొగ్గవలసి యున్నది. ఎందు కనగా అతడు (అతని వర్తమానము) మనలను నిజ యేసు క్రీస్తు ప్రక్కకు నడిపించును. (త్రిప్పు చున్నది) ప్రతి మానవ సిద్ధాంతముల నుండియు, ఆచారముల నుండియు, పారంపర్యముల నుండియు, తత్వముల నుండియు, కార్యక్రమముల నుండియు, తలంపుల నుండియు త్రిప్పును. క్రీస్తు వధువు ఆయనను పోలి యుండును. ఆయన చెప్పిన దానినే ఆమెయు చెప్పును. (ప్రకటన 22:17) ఆమె "క్రీస్తు మనస్సును" కలిగి యుండును. ఎఫెసు సంఘ కాలములోని వధువు చేసినట్లే చేయును. I కొరింథి 2:16:లో పౌలు ఇలా చెప్పుచున్నాడు, "ప్రభువు మనస్సును ఎరిగి ఆయనకు బోధింపగల వాడెవడు" మనమైతే క్రీస్తు మనస్సు కలిగిన వారము." మరియు "అటు వలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరియేదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యమను ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్ను తాను

అప్పగించుకొనెను. "(ఎఫెసీ – 5:25-27) ఏలీయా వర్తమానము ద్వారా దేవుని సంతోషపరచునదేదో, సంతోష పరచనిదేదో తెలియనగును. మనము మరలా చక్కపెట్టబడుదుము.

మరొక తలంపుగా, దేవుని దూత సెలవిచ్చిన ప్రకారము బాప్తిస్మమిచ్చు యోహాను, ఒక ప్రజలను ప్రభువు కొరకు సిద్ధపరచెను. అయితే ఆయన ప్రతి ఒక్కరిని సిద్ధపరచెనా? ఈ అనేకులు ఆయన వర్తమానమును విన్నను, కొందరు మాత్రమే ఆయన వర్తమానమును అంగీకరించి ప్రభువు కొరకు సిద్ధపడిరి. అదే విధముగా ఈ చివరి కాలపు ఏలీయా సమస్త కార్యములను సిద్ధపరచెను, అయితే అది అందరి కొరకు కాదు, కొందరు మాత్రము ఈ వర్తమానమునకు సిద్ధపడుచు క్రీస్తు పరిపూర్ణతకు వచ్చెదరు. వారు మాత్రము ఎత్తబడుటకు సిద్ధపడుదురు. కొందరే? "జీవమునకు పోవు (మార్గము) ద్వారము ఇరుకును, ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొను వారు కొందరే" (మత్తయి 7:14 మరియు లూక 13:23,24 I కొరింధి 9:24) "పిలువబడిన వారు అనేకులు ఏర్పరచబడిన వారు కొందరే" (మత్తయి 20:16; 22:14:) నోవహు దినములలో ఎనిమిది మంది మాత్రము రక్షించబడిరి. లోతు దినములలో ముగ్గురు మాత్రము రక్షించబడిరి. ఈ రెడును ఆయన రాకడకు సాదృష్యములుగా ఉన్నవని యేసు చెప్పెను. (లూక 17:26-30:) బహుశా "ఎత్త బడుట" తరువాత శ్రమల కాలము వచ్చును. "అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని ఈ కాలము వరకు ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును. (దానియేలు 12:1:) "ఏలయనగా నియమింపబడిన దినము వచ్చు చున్నది. కొలిమి కాలునట్లు అది కాలును. గర్విష్టులందరు, దుర్మార్గులందరును కొయ్య కాలు వలె ఉందురు. వారిలో ఒకనికిని వేరైనను, చిగురైనను లేకుండ రాబోవు దినము అందరిని కాల్చివేయునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. (మలాకీ 4:1)

"కాబట్టి మీరు జరుగబోవు వీటి నెల్లను తప్పించుకొని, మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగల వారగునట్లు ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు మెలకువగా

ఉండుడని చెప్పెను.'' (లూక 21:36 I:పేతురు 4:7:) . బాప్తిస్మమిచ్చు యోహానును ఆనాటి పరిశయ్యులు చూచుటకు తప్పిపోయినట్లే మీరును ఆ ప్రవక్త రాకడను చూచుటలో తప్పిపోయెదరా? (మత్తయి 17:12-13; 21:23-25) లేక ఆయన వచ్చి, వెళ్లిపోయి ఉండవచ్చునేమో!

''ప్రవక్తల గ్రంథమందు చెప్పబడినది మీ మీదికి రాకుండ చూచుకొనుడి. అదేమనగా ఇదిగో తిరస్కరించు వారలారా, ఆశ్చర్యపడుడి. నశించుడి, మీ దినములలో నేనొక కార్యమును చేసెదను. ఆ కార్యమును ఒకడు మీకు వివరించినను, మీరెంత మాత్రమును నమ్మరు అనెను.'' (అపొ. కార్య. 13:40-41) మరొక విధముగా చెప్పవలెనన్న మీరు ఎలా ఉన్నారో ఒక్కసారి పరీక్షించుకొనుడి మరియు మీ మార్గములను చక్కపరచుకొని ఆ ప్రవక్తను అంగీకరించి, ఆయన వర్తమానము మీకు తెలిపినప్పుడు దానిని అంగీకరించుడి (రోమా 11:20-21:)

ఇది ఒక ఆపద గడియగా ఉన్నది. ఈ అంశము ఒక వ్యర్థమైనది కాదు, ప్రియ క్రైస్తవుడా ''బెరేయా ప్రజల వలె ఉండుడి. '' వీరు థెస్సలొనీకలో ఉన్న వారి కంటె ఘనులై యుండిరి. గనుకు ఆ శక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును, సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతి దినమును లేఖనములను పరిశోధించుచు వచ్చిరి. (అపో. 17:10-11 మరియు I థెస్స 5:1721)

▲ ▲ ▲

# దేవునిచే అభిషేకింపబడిన ఒక ప్రవక్త

## (A GOD ORDAINED PROPHET)

ప్రభువు యొక్క వాక్యమును వినుడి, "... గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని. నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. (యిర్మియా 1:5)

"మీరు దానిని తలంచుటలో ఆలస్యమై పోయినదేమో?"

"ఓ, భక్తి గల వారి వలె నటించు వారలారా – సాయంకాలమున ఆకాశము ఎఱ్ఱగా ఉన్నది గనుక వర్షము కురియదనియు, ఉదయమున ఆకాశము ఎఱ్ఱగా మబ్బుగాను ఉన్నది గనుక నేడు గాలి వాన వచ్చుననియు చెప్పుదురు గదా. మీరు ఆకాశ వైఖరి వివేచింప నెరుగుదురు గాని ఈ కాలముల సూచనలను వివేచింప లేరు? (మత్తయి 16:13) మీరు వివేచింపగలరా?

ప్రపంచమంతటి నుండి యూదులు వారి స్వదేశమునకు తిరిగి వచ్చు చున్నారు. ఇశ్రాయేలు 1948 లో ఒక స్వతంత్ర దేశముగా ప్రకటింపబడినది. వారు దేశమంతటను చెదరిపోయి వందలాది సంవత్సరములగు చున్నది. వారు ఆ కాలములో అన్యులచే భాధింపబడిరి. రమారమి 2000 సం॥ క్రితము ఇవన్నియునెరవేరునని యేసు

ప్రవచించెను. (లూక 21:26) "అటు వలె మీరు ఈ సంగతులు జరుగుట చూచి నప్పుడు దేవుని రాజ్యము సమీపమాయెనని తెలిసికొనుడి. "ఇవన్నియు జరుగు వరకు, ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని యేసు చెప్పెను.

అందువలన ఈ గడియ ఇప్పటికే ఆలస్యమై పోయినదని మనమెరుగుదుము. అయినను యేసు క్రీస్తు మరలా వచ్చుటకు ముందు, ఆయన సంఘములో పునరుద్ధరణ కలుగువలసి యున్నది. (అపొ. కార్య : 3:19-21) ఆ కార్యము ఒక ప్రవక్త ద్వారా రావలసి యున్నది. ఒక మనిషి ఏలీయా ఆత్మ కలిగి, (మలాకి 4:5; మార్కు 9:10) ఈ చివరి తరము వారి మధ్య పొరపాట్లుగా మారిన సమస్త కార్యములను సరిదిద్ది, ఒక ప్రజను యేసు క్రీస్తు యొక్క వధువుగా సిద్ధ పరచును.

ఆ ప్రవక్త వచ్చి వెళ్లిపోయెను. అతనిని గురించిన సమస్త లేఖనములు నెరవేరినవి. గొఱ్ఱె పిల్ల పెండ్లి విందుకు, క్రీస్తు వధువు త్వరలో ఎత్తబడును. (ప్రకట. 19:6-9) ఈ భూమిపై విడువబడిన వారు ఆ గొప్ప శ్రమలలో ప్రవేశించుదురు. (మత్తయి 24:21 ప్రకటన. 6:12-17)

నేను మాట్లాడుచున్న ఈ మనిషి ఎవ్వరు? ఆయనను ఈ అన్యులకు వాగ్దానము చేయబడిన చివరి కాలపు ప్రవక్తగా నమ్మునట్లు చేసినదేమిటి?

ఆయనను ఈ ప్రపంచము గౌరవ విలియం మారియన్ బ్రానమ్ అని ఎరిగి యున్నది. ఆయనను ప్రేమించిన వారు ఆయనను తమ సహోదరునిగా తలంచెదరు. ఒక ప్రవక్తగా మీకు మీరే తీర్పు తీర్చుకొనుడి. దేవుడు తన సేవకుని ఒక మరుగైన లేక రహస్య మందిరములో బయలుపరచలేదు. (మత్తయి 24:23-26, లూక 11:33) ఈ ప్రపంచము ఆ నిదర్శనమును చూచి యున్నది. అయినను ఆయనను అంగీకరించ లేదు. వార్తా పత్రికలు, వార పత్రికలు, దానిని చాటి చెప్పినవి. కాని అవి గ్రహింపు తో తెలియ పరచబడలేదు. వేలాది వేల ప్రజలు ప్రపంచమంతటను ఆయన ఎవ్వరని, కంటితో చూచిన సాక్షులుగా ఉన్నారు. అయితే వారిలో కొందరు మాత్రము వారి కన్నుల ఎదుట జరిగిన దానికి నిజ సాక్షులుగా నిలచారు.

ఆయన ఏప్రిలు 6, 1909 లో కెంటకి కొండలలో ఒక చిన్న కొయ్య గదిలో జన్మించాడు. అప్పుడు సాక్షిగా నిలచిన ఆ అగ్నిస్తంభము ఆనాడు ఆయనను ఆవరించి యుండినది. అప్పుడు పగటి సమయముగా ఉండినను. (యిర్మియా 1:4-5) అక్కడకు వచ్చిన వారు దానిని చూచారు.

అతడు మూడు సం॥ ల వయస్సు గలిగి యుండినప్పుడు. అడవులలో ఒక వింత స్వరమును విన్నానని తన తల్లితో చెప్పెను. ఆ స్వరము పలికినదేమనగా – నీవు ''ఆల్ బనీ'' అను పట్టణములో నివసింతువని చెప్పినది. ''అతని తల్లి అతడు చెప్పిన దానికి నవ్వినది. ఒక సం॥ తరువాత అతని కుటుంబము ఇండియానా లోని జెఫర్సన్ విల్ అను పట్టణమునకు మార్చబడినది అది క్రొత్త ఆల్‌బనీ అను పట్టణమునకు సమీపముగా ఉన్నది.

ఆయనకు 7 సం॥ల వయస్సులో మొదటి దర్శనము కలిగినది. ఆయన ఓహియో నదీ తరములో ఆటలాడు చుండినప్పుడు ఒక వంతెన ఆ నదిపై ఏర్పడుటను చూచాడు. అది కట్టబడుచుండగా 16 గురు మనుష్యులు ఆ వంతెన నుండి పడి చని పోయారు. (అది దర్శనము) 22 సం॥ల తరువాత అదే ఓహియో నదిపై అదే స్థల మందు ఒక వంతెన కట్టబడినది. అప్పుడు 16 గురు మరణించుట తటస్థించినది.

బ్రానము గారి కుటుంబములో మత రూపము లేదు. విల్లియం గారి ప్రారంభ జీవితమలో అధిక కష్టముతోను, పేదరికముతోను నిండి యుండినది. ఎందుకనగా అతని తండ్రి అధికముగా త్రాగుడు అలవాటు గల వ్యక్తి. ''నిషేధ'' కాలములోనే ఆయన తండ్రి ఆ మధుపానీయమును తయారు చేసేవాడు. ఒకసారి తన కుమారునిచే తన శాలకు నీళ్లు తెప్పించునప్పుడు విల్లియం ఒక చెట్టు క్రిందగా వెళ్లు చుండగా, గాలి శబ్దమును విన్నాడు. ఆ సమయము ప్రశాంతముగా ఉండి నందున అది అతనిని ఆశ్చర్యపరచినది. పైకి చూచుచుండగా ఒక ఆశ్చర్యకరమైన సుడిగాలిని, ఆ కొమ్మల నుండి చూచాడు. ఒక శబ్దము ఆ సుడిగాలి నుండి ఇలా మాట్లాడినది. (యోబుతో మాట్లాడినట్లు. యోబు. 38:1 ) ''నీవు త్రాగవద్దు, పొగ త్రాగ వద్దు, నీ శరీరమును అపవిత్రపరచుకొనవద్దు. ఎందుకనగా నీవు పెద్దవాడవై

నప్పుడు నీవు చేయుటకు గాను కొంత పని యున్నది'' అని ఆ శబ్దము పలికినది. అది అతనిని భయకంపితుని చేసినది. అయినను దానిని ఆయన మరచిపోలేదు.

కొన్ని సం॥ల తరువాత అతని తండ్రి అతనిని ఒక పనికిరాని వానిగా పిలచాడు. ఎందుకనగా ఆయనకు త్రాగుడు అలవాటు లేదు. అతను ఒక మగసిరిగా నిరూపించుటకు ఆ పానీయమును (విస్కీ) తీసికొనబోవుచుండగా ఆ సుడిగాలిలోని శబ్దము జ్ఞాపకమునకు వచ్చినది. భయము అతనిని ఆవరించినది. అక్కడే ఆ సీసాను పడవేసి పరుగున వెళ్లిపోయాడు. అదే విధముగా, అనేక సంవత్సరముల తరువాత అతని స్నేహితులు అతనిని ఒక పనికిరాని వానిగా పిలచారు. ఎందుకనగా అతడు పొగత్రాగడు. అప్పుడతడు ఒక సిగరట్టును తీసికోబోయాడు. అప్పుడు మరలా ఆ సుడి గాలిలో మాట్లాడిన శబ్దము జ్ఞాపకమునకు వచ్చినది. వెంటనే పడ వేశాడు.

అయినను ఇలాంటి అనుభవాలు అనేకము లున్నను, దేవుని ఎరుగునందున అతడు పాపిగానే మిగిలి పోయాడు. (రోమా 11:29 ) తన 20 వ. సం॥లలో గ్యాస్ వర్క్సులో పని చేయుచుండగా ఆ గ్యాస్ వలన దేహములో ఎక్కువ జబ్బు చేసినది. అందు వలన ఒక ఆపరేషన్ చేయవలసి వచ్చినది. అతడా విధముగా ఆసుపత్రిలో మరణ పడకలో ఉండగా అతనికొక దర్శనము కలిగినది. అతనొక అడవిలో నిలుచుని యుండగా దూరమున కదలు ఆకుల గాలి శబ్దమును వినెను. ఆ శబ్దము సమీపమగు చుండెను. అది మరణమని అతడు తలంచెను. అప్పుడా శబ్దము ఇలా పలికెను, "త్రాగకుము, పొగ త్రాగకుము, నీ శరీరమును అపవిత్రపరచుకొనకుము. నేను నిన్ను పిలచాను, నీవు వెళ్లకూడదు." (యోనా 1:1-3 లో చెప్పబడినట్లు) అప్పుడు "ప్రభువా" అని విల్లియం కేక వేశాడు. "అది నీవే అయితే నన్ను భూమి పైకి తిరుగ వెళ్లనిమ్ము. నీ సువార్తను ఇండ్ల మీదుగా, వీధి చివరలలో ప్రకటించెదను." అని అడిగినప్పుడు ఆ దర్శనము మరుగై పోయినది. ఆశ్చర్యకరముగా విల్లియము, స్వస్థత నొందెను.

అప్పుడతడు ఒక ప్రమాణము చేసి దాని నిలుపుకొనుటకు నిర్ణయించెను. అయినను దేవుని వెతుకుటను గురించి అతనికి ఏమియు తెలియలేదు. దేవుడు

సృష్టిలో నివాసము చేయుచున్నాడని తలంచి, అతడొక ఉత్తరమును వ్రాసి దేవుడు దానిని చదువుతాడను తలంపుతో ఒక చెట్టుకు అతికించెను. అది ఏదీ పని చేయ లేదు. అప్పుడతడు ఒక కొయ్య పాకలోకి వెళ్లి తన పాపముల నిమిత్తము ఏడ్చుచు నిరాశతో ఇలా ప్రార్థించు చుండెను. "దేవా, నేను మంచి వానిని కాదు, నాకు సహాయము చేయుము" అని ప్రార్థించెను. అప్పుడు సిలువ వలె వెలుగు అతని ఎదుట కనబడినది. అప్పుడతడు తన పాప క్షమాపణ సిలువలో చిందించిన యేసు రక్తములో ఉన్నదని గ్రహించాడు. అప్పుడు ఆ రక్షణ సంతోషము అతని ఆత్మలోకి ప్రవేశించినది.

తన జీవితములో ఆశ్చర్యమైన పిలుపును గుర్తించి జాగ్రత్త పడినందున అతడు సేవలోకి ప్రవేశించాడు. అది జూన్ 11,1933. వేడిమి గల దినము. ఆ దినమున ఆయన తన మొదటి ఉజ్జీవమును తెచ్చాడు. ఆయన ఓహియో నదిలో ప్రభువైన యేసు క్రీస్తు నామములో 130 మందికి బాప్తిస్మమిచ్చుచున్నప్పుడు 17 వ వ్యక్తికి బాప్తిస్మమిచ్చు సమయములో అతని మీదుగా ఆకాశములో వెలుగు ప్రకాశించినది. (అపొ. కార్య. 9:1-7 లో వ్రాయబడినట్లుగా) ఆ వెలుగులో నుండి ఒక శబ్దము ఇలా పలికినది, "బాప్తిస్మమిచ్చు యోహాను నా మొదటి రాకడను ఏ విధముగా ముందు సూచించెనో ఆ విధముగానే ఆయన రెండవ రాకడను సూచించుటకుగాను నీవు పంపబడితివి." అప్పుడు అక్కడున్న 40000 ప్రజలు ఆశ్చర్యముతో, భయము గలిగి దీనికి సాక్షులుగా నిలచారు.

అప్పుడు సహో॥ బ్రానము సహితము అదేమిటని గ్రహించ లేకుండెను. లేక తన వ్యత్యాసమైన జీవితమేమనియు గ్రహించ లేకుండెను. అనేక సేవకులు ఈయన చూచిన దర్శనములు దయ్యమునకు సంబంధించినవనిరి. అవి భవిష్యత్తులో జరుగు సంభవములైనను ఆ దర్శనములలో ఒక్కటైనను తప్పిపోలేదు. ఆయన వాటిని ఏ విధముగా చూచెనో ఆ విధముగానే ఖచ్చితముగా అవి నెరవేరినవి. దేవుని పిల్లలకు సహాయపడుట వలన అవి ఎల్లప్పుడు దేవుని మహిమపరచినవి. కార్యములను మరి ఎక్కువగా తారుమారు చేయునట్లు ప్రతిసారి విల్లియం బ్రానము దయ్యపు ఆత్మ

పట్టియున్న వ్యక్తులు సందర్భ పడుచుండిరి. వారు శాస్త్రులుగాను, అదృష్టమును చెప్పు వారు గాను ఉండిరి. వారు అతనితో పలుమారు ఒక వెలుగు అతనిని వెంబడించుట చూచితిమని చెప్పుచుండిరి. ఒక గొప్ప దైవ వరము కలిగి యున్నా వనియు చెప్పిరి. ఈ సందర్భములు ఆయనకు ఎంతో ఇబ్బంది గలుగజేసినవి.

మే నెల 7 వ తేది 1946 లో అతడు పని నుండి తిరిగి వచ్చుచుండగా, ఒక గొప్ప శక్తి గల గాలి ఒక "మాపెల్" అను చెట్టు మీదుగా వచ్చుటకు ప్రారంభమైనది. ఆ గాలి అలా వచ్చుచు సహా. బ్రానమును సోకినది. అప్పుడు నిరాశతో తన భార్య యొద్దకు వెళ్లి "20 సం॥లుగా ఈ సేవను గాని, నన్ను గురించి గాని గ్రహించ లేకున్నాను, హనీ ఈ విధముగానే వెళ్లలేను. ఇది దేవునికి సంబంధించినదా, కాదా అని నేను అడవులలోకి వెళ్లి నా బైబిలుతో అక్కడ ప్రార్థించి కనుగొందును. లేనట్లయిన నేను తిరిగి రాను! " అని చెప్పెను.

అడవులలోని ఒక గుహలో అక్కడ నిలచి తన హృదయమంతటితో దేవుని ప్రార్థించెను. అప్పుడు ఆ రాత్రి 11.00 గం.లకు, వెలుగు ఒక నక్షత్రము వలె ఆ గుహనంతటిని ఆవరించినది. విల్లియము హృదయము భయముతో నిండినది. అప్పుడతడు నడచి వచ్చు పాదముల శబ్దమును వినెను. ఒక మనిషి తెల్లటి వస్త్రములు ధరించి ఆ వెలుగు నుండి నడచి వచ్చి ఇలా పలికెను, "భయపడ వద్దు, నీ జీవితమును, నీవు అపార్థము చేసికొన్న మార్గములను వివరించుటకు నేను సర్వ శక్తుని సన్నిధి నుండి వచ్చి యున్నాను. ఈ ప్రపంచములోని ప్రజలను దైవీక స్వస్థత లోకి నడిపించునట్లు, దేవుడు నీకు స్వస్థత వరమునిచ్చాడని తెలుపుటకై వచ్చాను. నీవు నమ్మకస్తుడివై యుండి ప్రజలు నిన్ను నమ్మునట్లు వారిని నడిపించిన యెడల నీ ప్రార్థన యెదుట ఏదియు నిలువదు. చివరకు క్యాన్సర్ వ్యాధి కూడా నిలువదు." ఒక అర్థ గంట సమయము ఆ దేవుని దూత ఆయనతో గతములో జరిగిన వాటిని గురించియు, భవిష్యత్తులో జరుగబోవు వాటిని గురించియు వివరించెను. (ఆది 16:7-12; నిర్గమ 3:2-14; న్యాయాధిపతులు 6:11-23; జెకర్యా 4:5,6 మత్తయి 16:2-7; లూక 1:11-38; అపొ. కార్య 5:19-20) మరియు ఈ సేవకులు ఎందుకు విల్లియములో నున్న దేవుని వరమును గ్రహించలేక పోయారు. అయినను దయ్యము

దానిని ఏ విధముగా గ్రహించినదో ఆయన వివరించాడు. అది యేసు దినములో జరిగినట్లే జరిగినది. ఆనాటి మత నాయకులు యేసును దయ్యము పట్టిన వాడనిరి. (మార్కు 3:22 యోహాను 7:20; 8:48-52; 10:20) దయ్యములు ఆయనను దేవుని పరిశుద్ధుడని గుర్తించినవి. (లూక 4:33-35; 40-41; 8:27,28 మార్కు 1:23-24; 3:11) ఆ దేవుని దూత ఆ సంగతిని కూడ సహో॥బ్రానముతో చెప్పాడు. మోషే దేవుని నుండి పంపబడెనని నిరూపించుటకు అతనికి రెండు సూచన లియ్యబడెను. (నిర్గ 4:1-8) అదే విధముగా ఈయనకు రెండు సూచనలు ఇవ్వ బడినవి. మొదటిగా వారి స్థితిని బట్టి వారి వ్యాధిని ఎరుగ గలుగుట. అప్పుడు అతని చేయి వాచి పోవును. ఆయన ప్రార్థించిన తరువాత ఆ వాపు తగ్గిపోయిన యెడల అప్పుడు దానిని "యెహోవా సెలవిచ్చినదేమనగా నీవు స్వస్థత పొందావు" అని చెప్పవచ్చును. అప్పుడా దూత చెప్పినదేమనగా త్వరలో మానవ హృదయ రహస్యములను బయలుపరచు సమయము వచ్చునని సెలవిచ్చెను. (హెబ్రీ 4:12 యోహాను 2:24-25)

లక్షల కొలది ప్రజలు ఆ దూత చెప్పినది నెరవేరినందుకు సాక్షులుగా ఉన్నారు. (అపొ. కార్య. 27:21-25 లో చెప్పినట్లు) ఆ సూచన ఆయన చేతిలో నిరూపించబడిన వెంటనే ప్రజలు స్వస్థపడుదురను విశ్వాసము ఏర్పడినది. ఆయన సేవ దేశమంతటను ఎదిగినది. ఆ తరువాత ప్రపంచమంతటను వెళ్లినది. అంతట అది హృదయ తలంపులను బయలుపరచు క్రీస్తు ఆత్మ వరకు వెళ్లినది. (ఆది 18:9.15; II రాజులు 6:8-12; యోహాను 4:17-19 తో చెప్పినట్లు జరిగినది) . . . వారి అవసరతలను బయలుపరచెను. ఒప్పుకొనని పాపములను బయలుపరచెను. అది క్రీస్తు యేసు రక్తము ద్వారా శుద్ధి చేయబడనివి. వారి కార్యములను, జీవితములను బయలుపరచెను. సహో. బ్రానము సహితము ఇప్పుడు అలా చేయలేదు. అది తలంపులను చదువుట కాదు, తత్వమును ఎరుగుటయు కాదు. అది ఆయన కన్నుల ఎదుట ప్రత్యక్షముగా కనబడు కార్యములై ఉండునవి ఉండునట్లే తెలుపునవిగా ఉన్నవి. (యోవేలు 2:38) ఆయన ఆ అభిషేకము క్రింద ఉన్నప్పుడు, ప్రపంచమంతటను వేవేల సమయములలో తాను ఎరుగని వారిని గురించి మాట్లాడిన ప్రతి మాట తప్పి

పోకుండ సత్యముగా నెరవేరినది. (ద్వితి. 18:21-22) స్వస్థత మరియు ముందు జరుగుబోవు కార్యములు, కొద్ది వాటి నుండి గొప్ప వాటి వారకు, వేల కొలది సమయములో ఒకసారి యైనను పొరపాటు ఏదియు జరుగలేదు? అది అక్షర రూప "యెహోవా సెలవిచ్చినదిగా" ఉన్నది.

ఆ తరువాత 10 సం॥లలో సహో॥ బ్రానము ఈ ప్రపంచమును 7 సార్లు చుట్టి వచ్చెను. కొన్ని గొప్ప మత కూడికలను జరిపి చరిత్రను సృష్టించెను. దక్షిణ ఆఫ్రికాలోని దుర్బాన్ అను స్థలములో వేలకొలది ప్రజలు ఆయన ప్రసంగములను విన్నారు. ఏడు బండ్ల నిండుగా చేతి కర్రలు చక్రాలతో ఉన్న కుర్చీలు, కుంటి వారు నడచు చంక కర్రలు స్వస్థత కూడికల తరువాత ఎత్తబడినవి. స్వస్థపడిన వారిలో ఒక పేద బిక్షగాడు తన జీవితములో నడువ లేని స్థితిలో తన చేతులపై నడచు చుండెను. ఆ బిక్షగాడు అందరికి తెలిసిన వాడు. ఆ బిక్ష గానిని చూచు వారు అతనిని ఒక కోతి వలె ఒక గొలుసు తగిలించి ఆడించే వారు. సహో. బ్రానము ఒక దర్శనములో ఆ బిక్షగాడు చక్కగా నడచుటను చూచెను. అప్పుడు ప్రజలను సవాలు చేసినప్పుడు, అతడు ఆ విధముగా స్వస్థపడితే యేసు క్రీస్తు నిజముగా దేవుడని అంగీకరించెదమని చెప్పిరి. సహో. బ్రానము ప్రార్థించిన వెంటనే ఆ మనిషి చక్కగా నిలచెను. (లూక 13:11-13 లో వ్రాయబడినట్లు) అప్పుడు అక్కడున్న 30,000 మంది తమ జీవితములను ప్రభువైన యేసు క్రీస్తుకు ఆ రాత్రి అప్పగించుటలో ఏదైనా ఆశ్చర్య మున్నదా? (ఈ సంభవము ఇండియాలోని బొంబాయి పట్టణ మందు జరిగినది)

ఒకప్పుడు దేవుడు సహో॥ బ్రానమునకు దర్శనములో ఒక బాలుడు మరణము నుండి లేచుటను చూపించాడు. సహో. బ్రానము ఆ దర్శనమును దాని రూపమును వేల కొలది ప్రజలకు తెలిపాడు. వారి బైబిలులో వ్రాసి యుంచు కొనుమని చెప్పాడు. ఎందుకనగా అది యెహోవా సెలవిచ్చినదిగా ఉన్నది. రెండు సంవత్సరముల తరువాత, ఫిన్‌లాండ్ దేశములో కూడికలు ఏర్పాటు చేయబడి నప్పుడు, ఆ కొండలలో ఒక కారు ప్రమాదములో రోడ్డుపై ఒక బాలుడు నలిగి పోయి రక్తమయ స్థితిలో అర్థ గంటగా మరణించి పడి యుండెను. అది ఆ దర్శనములోని

బాలుడే. అప్పుడు సహో. బ్రానము అక్కడ చేరిన వారిని చూచి ఇలా చెప్పెను. ''ఐదు నిమిషములలో ఆ చిన్న పిల్లవాడు లేచి నిలబడని యెడల మీరు ఈ ఫిన్‌లాండు దేశము నుండి నన్ను ఒక అబద్ధ ప్రవక్తగా తరిమివేయ వచ్చు. అయితే ఆ బాలుడు లేచినట్లయిన మీ జీవితాలను ప్రభువైన యేసు క్రీస్తుకు అంకింతము చేయండి! ఆయన ఆ విధముగా ప్రార్థన చేయుచుండగా, జీవము ఆ మృత శరీరము లోకి ప్రవేశించెను. ( I రాజులు 17:17-24; లూక 7:11-16 లో వ్రాయబడినట్లు)

పోర్టులాండులో యేసు క్రీస్తు సువార్తను ప్రకటించు చున్నప్పుడు అక్కడ ఓరీగాన్ అను స్థలములో ఒక గొప్ప దయ్యము పట్టిన వ్యక్తి వేదిక వైపుకు వచ్చెను. అతడు సహో॥ బ్రానమును ఒక దొంగ అనుచు, నటించు వాడనుచు, మోసగించు వాడనుచు అతని శరీరములోని ప్రతి ఎముకను విరుగగొట్టుదుననుచు పైకి వచ్చెను. అతడు తన భయంకర రూపమును చూపుచు ఆ విధముగా సమీపించు చుండగా, సహో ॥ బ్రానము నెమ్మదిగా, ''సాతానా, నీవు దేవుని సేవకుని సవాలు చేసినందున, యేసు క్రీస్తు నామములో నీవు నా కాళ్ల దగ్గరపడుదువని'' చెప్పెను. ఆ శక్తిగల మనిషి సమీపించుటకు పోరాడెను గాని రాలేక పోయెను. అతడు నేలపై పడిపోయినప్పుడు కొందరు అతనిని మోసికొని పోయిరి. (లూక 11:18-20)

ఇండియాలోని బొంబాయి పట్టణములో 4,00,000 ల ప్రజలు సువార్తను వినుటకు చేరారు. అక్కడ ఒక గ్రుడ్డి బిక్షగాడు ప్రార్థన కొరకు సహో॥ బ్రానము వద్దకు తెచ్చారు. ఒక దర్శనములో సహో॥ బ్రానము ఆ బిక్షగాడు ఎవరని చూచి అతడు ఎక్కడ నివసించు చున్నాడో, అతడు ఏ విధముగా గ్రుడ్డివాడయ్యాడో, తాను ఆరాధించు సూర్యుని చూచుట ద్వారా గ్రుడ్డితనము ఏ విధముగా ఏర్పడినదో చూచాడు. అప్పుడు సహో॥ బ్రానము అక్కడ చేరి యున్న అనేక అన్య యాజకులతో ఇలా సవాలు చేశాడు. ''మీ దేవుడు నిజ దేవుడైతే ఇక్కడకు పైకి వచ్చి ఈ గ్రుడ్డి వాని కన్నులను తెరువుడి. అప్పుడు మేము నమస్కరించి మీ దేవుని ఆరాధించెదము'' అని చెప్పినప్పుడు ఎవ్వరూ కదుల లేదు. ''అయితే నా దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు దేవుడై యుండి, ఈ మనిషి కన్నులు తెరచిన యెడల

మీ శక్తి లేని దేవతలను విడచి మీ స్వరక్షకునిగా యేసు క్రీస్తును అంగీకరించెదరా? (I రాజులు 18:2-39 లో వ్రాసి యున్నట్లు) వారు దీనికి అంగీకరించారు. ఈ ప్రవక్త యొక్క భయము లేని విశ్వాసమునకు కారణము, ఆ మనిషి స్వస్థపడుటను దర్శనములో ముందుగా చూచెను. దర్శనములు ఎప్పుడు గాని తప్పిపోలేదు. ఆ బిక్షకుని కళ్లు తెరువబడి నప్పుడు, అక్కడ వేయబడిన పందిరి కాళ్లు కదలి పోయాయి. ఆ విధముగా ప్రజలు స్వస్థ పడుటకును సహో. బ్రానమును తాకుటకును ముందుకు వచ్చారు.

మెక్సికోలో ఒక సాధారణ స్త్రీ యొక్క స్వల్ప విశ్వాసము దేవుని ఒక గొప్ప క్రియ చేయునట్లు చేసినది. ఆమె యొక్క చిన్న బిడ్డ ఉదయము 9.00 గంటలకు మరణించాడని డాక్టరు నిర్ధారణ చేశాడు. ఆ బిడ్డ ఆ ఉదయ కాలము నిమోనియాతో మరణించినదని చెప్పాడు. అయితే ఆ ముందు రాత్రి సహో॥ బ్రానము కూడికలలో దేవుడు గ్రుడ్డి వానికి చూపును దయచేసిన దానిని ఆమె చూచినది. ఆమె తన మరణించిన బిడ్డను దినమంతయు మోసినది. సహో॥ బ్రానము కూడికకు తీసికొని వెళ్లిన యెడల దేవుడు తన బిడ్డను లేపునని నమ్మినది. ఆ రాత్రి కూడికలో సహో. బ్రానము ఆ బిడ్డకు జీవము వచ్చుటను దర్శనములో చూచాడు. ఆయన యేసు నామమున ప్రార్థించినప్పుడు, ఆమె బిడ్డ కేకవేయుటకు ప్రారంభించినది.

ఒకప్పుడు సహో॥ బ్రానము తన ప్రసంగమును నిలుపుచూ చక్రాల కుర్చీలో కూర్చొని యున్న ఒక వ్యక్తితో "అయ్యా! నీవు స్వస్థపడుదువని నేను గ్రహించు చున్నాను, లేచి నడువుమని" చెప్పెను. (అపొ. కార్య 3:2-10) "అప్‌సా" అను ఆ కాంగ్రెస్ వ్యక్తి 60 సం॥లకు పైగా ఆ చక్రాల కుర్చీలో తన జీవితమును గడిపి ఇప్పుడు లేచి నడచుటకు ప్రారంభించాడు. ఆయన అలా నడచుచు యేసు క్రీస్తును స్తుతించుచు, వాషింగ్టన్ పట్టణమునకు తిరిగి వెళ్లాడు. ఆ కాంగ్రెస్ వ్యక్తి "అప్‌సా" విల్లియం బ్రానమును ఒక 20. వ శతాబ్దపు దేవుని ప్రవక్తయని నిరూపించుటకు సిగ్గు పడుట లేదు.

దేవుడు తన సేవకుని నిరూపించుటకు నెరవేర్చిన అనేక సూచనక్రియలు గలవు. యెహోవా సెలవిచ్చెనని చెప్పుచూ నిరూపించబడిన సందర్భములు, ఈ

తరములో ఒక్కటైనను తప్పిపోక నిరూపించబడిన కార్యములను వ్రాయుటకు స్థలము చాలక పోయినది. "నేను నా తండ్రి క్రియలు చేయని యెడల నన్ను నమ్మకుడి. చేసిన యెడల నన్ను నమ్మకున్నను తండ్రి నా యందును, నేను తండ్రి యందును ఉన్నామని మీరు గ్రహించి తెలిసికొనునట్లు ఆ క్రియలను నమ్ముడని" యేసు వారితో చెప్పెను. (యోహాను 10:37-38;. మరియు యోహాను 5:36;10:25; 12:37-40; 14:10-12;.15:24; లూక 7:19-23.) ప్రతి దేవుని ప్రవక్తకు అవి సత్యముగా నున్నది. అట్లయిన విల్లియం బ్రానమునకు మాత్రము అది సత్యము కాదా? ఆయన దేవుని నుండి పంపబడవలసి యున్నది. ఎందుకనగా "దేవుడతనికి తోడై యుంటేనే గాని నీవు చేయుచున్న క్రియలను ఎవడును చేయలేడు ". . . (యోహాను 3:2) విల్లియం బ్రానము అన్యులకు చివరి కాలపు ప్రవక్త కాని యెడల, ఈయన చేసిన వాటి కంటె ఎక్కువైన సూచక క్రియలు చేయునా? (యోహాను 7:31) నిశ్చయముగా ఈయన దేవుని యొద్ద నుండి వచ్చిన వాడు కాని యెడల ఏమియు చేయనేరడు. (యోహాను 9:33)

అట్లయిన ఈనాడు ఈ విశాల ప్రపంచములో ఎందు నిమిత్తము విల్లియం బ్రానము జయధ్వజమును నిలుపలేకపోయాడు. ఏ నిజ ప్రవక్తయైనను వారి కాలములో అధిక సంఖ్యాక ప్రజలచే అంగీకరించబడలేదు. ఒక నిజ ప్రవక్త అవినీతికి ఎదురు నిలచును. అందువలన జరుగునదేమైనను అతడు చింతించడు. గమనించండి. యేసు క్రీస్తు (ఆయన దేవ – ప్రవక్తగా ఉన్నాడు) వ్యాధిగల వారిని స్వస్థపరచునంత కాలము లక్షలాది ప్రజలు ఆయన చుట్టూ చేరారు. అయితే ఆయన దేవుని గట్టి సిద్ధాంతములను తెచ్చినప్పుడు, (బైబిలులో ఈ విధముగా వ్రాయబడి యున్నది) అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింప లేదు . . . (యోహాను 6:48-68) అదే విధముగా దేవుడు సహో॥ బ్రానమును వాడుకొన్నంత కాలము లక్షలాది ప్రజలను ఆయన స్వస్థపరచినప్పుడు వారందరు ఆయనను వెంబడించారు. అయితే దేవుడు తన ప్రవక్త ద్వారా వాక్యమును మరలా తెచ్చుచు స్థిరపరచునప్పుడు అనేకులు ఆ ఆశ్చర్య క్రియలను ప్రేమించారే గాని వాక్యమును అస్యహించుకున్నారు. అయినను, యేసు క్రీస్తు తన వధువును ఎత్తుటకు

ముందుగా వాక్యము చక్కపర్చవలసి యున్నది. (అనగా తప్పిపోయిన వాగ్దానములను నెరవేర్చుకు తేవలసి యున్నది) ఎందుకనగా ఆమె పరిపూర్ణ వాక్య వధువై యుండ వలసి యున్నది. దేవుని వాక్య నిజ సత్యము (అర్థము) కాలములలో నాశనము చేయబడి ఈ నాటి వరకు చెరుపబడి యున్నది. "ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు కల్పించిన పద్ధతులను దైవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు." (మార్కు 7:6, 7-13)

డిసెంబరు నెల 22 వ తేది 1962 సం॥లో సహో. బ్రానమునకు ఒక దర్శనము వచ్చినది. ఆయన ఆరిజోనాలోని ట్యూసాన్‌లో నిలచి యున్నాడు. అప్పుడు ఆయన ఆ ఇసుకు తిప్పులపై నిలచి యుండగా ఇసుక ముండ్లు తన "ఫాంట్" కు అతికి యుండగా వాటిని వంగి తీయుచున్నప్పుడు, ఒక భయంకర ప్రేలుడు ఏర్పడినది. అప్పుడాయన ఇండియానాలోని, జెఫర్‌సన్‌విల్‌లో తన సంఘస్తులందరికి ఆ దర్శనమును గురించి తెలియజేశాడు. 31 డిసెంబరు 1962 లో ఒక వర్తమానము మాట్లాడబడి టేపు చేయబడినది. అంతట ఆయన ట్యూసాన్‌కు తిరిగి వెళ్లాడు. ఆ తరువాత ఒక నెలకు, ఫిబ్రవరి 22 వ తేది, 1963 ఆయన వేటకు వెళ్లి యుండగా, ఆయన ట్రవుజర్‌లో ఒక ఇసుక ముల్లు ఉండుటను గమనించాడు. ఆయన దానిని తీయుటకు వంగు చుండగా ఆ కొండల వైపుగా ఒక భయంకర ప్రేలుడు ఏర్పడినది. పైకి చూడగా ఏడుగురు దూతలు "పిరమిడ్" ఆకారములో తన వైపుగా వచ్చు చుండిరి. కొంతసేపటిలో ఆయన వారి మధ్యకు ఎత్తబడెను. అప్పుడు ఒక శబ్దము ఇలా పలికినది – "తూర్పుకు మరలి వెళ్లుము" అప్పుడు సహో. బ్రానము అది ప్రకటన గ్రంథము లోకి ఏడు ముద్రలు విప్పు సమయమై యున్నదని గ్రహించెను. (దానియేలు 12:4, 8:9 ప్రకటన 5, 6 అధ్యాయముల నుండి 8:1 వ వచనము వరకు) ఆ దూతలు మరలా ఆకాశమునకు ఎత్తబడి ఒక మేఘమును నిర్మించినవి. ఆ మేఘము 50 మైళ్ల పొడవును, 30 మైళ్ల వెడల్పును కలిగి యుండినది. ఆ మేఘము "లైఫ్" అను మాస పత్రికలో మే 7, 1963 లో వెలువడినది. "సైన్స్" అను మాస పత్రికలో ఏప్రిల్ 19, 1963 లో వెలువడినది. ఆ పత్రికలో అది శాస్త్రీయముగా

వివరించుటకు వీలుపడనిదని వివరించబడినది. ఆ మేఘము మేఘ మండలమునకు పైగా ఏర్పడినది. సాధారణముగా మేఘములు, అవి ఎంత పెద్దవైనను 10 మైళ్ల పైగా ఏర్పడవు. అయితే ఈ అద్భుతమైన మేఘము 26 మైళ్ల ఎత్తున ఏర్పడినది. అక్కడ నీటి వాతావరణము ఏదియు ఉండుదు.

సహో॥. బ్రానము ఇండియానాలోని జెఫర్‌సన్‌విల్‌నకు తిరిగి వచ్చి ఏడు దినములు దేవుని సన్నిధిలో వేచి యుండినప్పుడు, దేవుని స్వరము అగ్ని స్తంభము నుండి మాట్లాడుచు, ప్రకటన 5 వ. అధ్యాయము నుండి 8 వ. అధ్యాయము వరకు ఉన్న నిజ సత్యమును బయలుపరచెను. ఈ ప్రత్యక్షత అనేకుల ద్వారా ముందు చెప్పబడిన దానికి వ్యతిరేకముగా ఉన్నప్పటికిని దేవుని వాక్యముతో ఖచ్చితముగా సరి పోయినది. సహో. బ్రానము ఏడు రాత్రులు ఈ ముద్రలపై మాట్లాడినప్పుడు (మార్చి 17-24, 1963 ) ఆయన ప్రసంగములన్నియు టేపులలో ముద్రించబడినవి. ఆ విధముగా లేఖనములు ఆ దినమున నెరవేరినవి. "ఇక ఆలస్యముండదు గాని యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవు చుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను." (ప్రకటన 10:7 )

సహో. విల్లియం బ్రానము 1965 డిసెంబరులో నిద్రించారు. ఒక త్రాగుబోతు డ్రైవరు కారును నడుపుచు ఈయన కారును కొట్టాడు. (యోహాను 3:28-30) అయినను దేవుడు ఆయన ద్వార తెచ్చిన వర్తమానము మరణించలేదు. 1000 కి పైగా వర్తమానములు ఈ విధముగా టేపు చేయబడి ప్రపంచమంతటను పంచి పెట్టబడుచున్నవి. సహో॥ బ్రానము యొక్క వర్తమానములు తప్పిపోయిన సమస్త విధానములకు వ్యతిరేకముగా కేకవేయుచు, యేసు క్రీస్తు అతి త్వరలో రాబోవు చున్నాడని దేవుని వాక్యము ద్వారా నిరూపించినవి. ఆ విధముగా యేసు క్రీస్తుకు ఒక వధువును సిద్ధపరచు చున్నాడు. అది "ఏడవ వర్తమానికుని స్వరముగా ఉన్నది."

ఈ కార్యములు ఒక మనిషిని ఉన్నతపరచుట కాదు గాని క్రీస్తును మాత్రమే ఉన్నతపరచున్నవి! సహో॥ బ్రానము తనకు తాను ఏమియు చేయలేదు.

(యోహాను 3:27) యేసు క్రీస్తు సాత్వికుడగు ఒక ప్రవక్త ద్వారా ఈ కార్యములను చేయు చున్నాడు. ఈ కార్యములనే ఆయన శరీరధారిగా ఉన్నప్పుడు చేశాడు. (హెబ్రీ 13:8) అందు వలన ఒక మనిషిని చూడవలసినది లేదు. అయితే ఆయన తెచ్చిన వర్తమానమును చూడవలసి యున్నది. ఆ వర్తమానము నేరుగా యేసు క్రీస్తును సూచించు చున్నది. ఇది సమస్త సంస్థల సిద్ధాంతములకు, పారంపర్య ఆచారములకు దూరముగా ఉన్నది. అపొ. పౌలు ఈ విధముగా చెప్పలేదా, ''నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి.'' (I కొరింథీ 11:1; 4:16) మీరు పౌలుకు లోబడినప్పుడు ఒక మనిషికి లోబడుట లేదు. కాని పరిశుద్ధాత్మ ఆయన ద్వారా మాట్లాడిన వర్తమానమునకు లోబడు చున్నారు. ''మరియు ఈ నాడును'' (ఒక్క మనిషి వ్రాసినట్లు) సహో॥ విల్లియం బ్రానము అను ఈ మనిషి ద్వారా బాహ్యముగా వేలకొలది దేవుని ప్రత్యక్షతలు నెరవేరినను, ఆయన జీవితములో జరిగిన అనేక కార్యములకు ఒక కార్యాలయముగా ఉన్నందున, ఆయనను అంగీకరింపవలసి యున్నది. ఈయన నోటి నుండి వెలువడిన ''యెహోవా సెలవిచ్చినది'' ఖచ్చితముగా ఏ వ్యత్యాసము లేక పౌలు నోట నుండి వచ్చిన ''యెహోవా సెలవిచ్చినది'' గా ఉన్నది. ఎందుకనగా మాట్లాడినది ఆ పరిశుద్ధాత్మయే.

అయితే పౌలు కాలములో నీవు జీవించి యుండిన ఎడల ఆయనను గుర్తించి యుందువా? లేక నోవహు కాలములో జీవించి యుండిన నోవహును గుర్తించి యుందునా? లేక ఏలీయాను గుర్తించి యుందువా? లేక ఇర్మియాను గుర్తించి యుందువా? ఆ ప్రవక్తలను గుర్తించి వారి వర్తమానమును వినియుందువా? పాలస్తీనా దేశములో ఒక మారు మూలన అద్భుతములను చేసిన యేసు అని పిలువబడిన ఒకరిని గురించి వినినప్పుడు ఏమి జరిగి యుండును? ఆయన ఎవరని గ్రహించి, అంగీకరించి యుందువా లేక పరిసయ్యుల వలె, దేవుడు చేసిన పూర్వ కార్యములను నమ్ముచూ, వారి యెదుట చేయబడిన కార్యములను వారి దినములలో నమ్మకుండినట్లే నీవును ఉందువా? ''శాస్త్రులారా, పరిసయ్యులారా, మీకు శ్రమ'' అని యేసు ఎలుగెత్తి చెప్పెను. భక్తిహీనులారా! అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా,

మీరు ప్రవక్తల సమాధులను కట్టించుచు, నీతిమంతుల గోరీలను శృంగారించుచు మనము మన పితరుల దినములలో ఉండిన యెడల ప్రవక్తల మరణ విషయములో వారితో పాలివారమై యుండకపోదుమని చెప్పుకొందురు. అందువలననే మీరు ప్రవక్తలను చంపిన వారి కుమారులై యున్నారని మీ మీద మీరే సాక్షము చెప్పుకొను చున్నారు. (మత్తయి 23:24-31)

ఇప్పుడు దేవుడు ఈ చివరి తరమును ఒక గొప్ప శక్తి గల ప్రవక్త ద్వారా దర్శించి యున్నాడు. ఆయన (ఆ ప్రవక్త) ఒక సాత్వికుడై గొప్పలనో మరి సంపదనో లేక పేరు ప్రతిష్టలను కోరక, ప్రతి చిన్న సందర్భమును యేసు క్రీస్తు మహిమార్థము ఇచ్చి వేసెను.

క్లుప్తముగా ఆయన జీవితమును విశదపరచాను. ఆయన దర్శనములను కూడ క్లుప్తముగానే విశదపరచాను. అవి రెండును లేఖనములతో సరిపోల్చుకొనుచు ఖచ్చితముగా వెళ్లిన దానిని మీకు క్లుప్తముగానే తెలియజేశాను. (మలాకి 3:6) ఇవి అన్నియు క్లుప్తముగానే చెప్పబడినవి. ఆయన తెచ్చిన ఒక్క వర్తమానమునైనను నేను ఉదహరించ లేదు. అయితే ఆ వర్తమానము మాత్రమే అధిక ముఖ్యమై యున్నది. ఇక మీ స్వంత బాధ్యతను మీర కలిగి యుండవలసి యున్నది. పుస్తకములును, టేపులును అందుబాటులో ఉన్నవి. అందువలన మీరు నమ్మకస్తులై యుండి పరీక్షించి, సాక్షమును సరితూచి, వాక్యమును పరీక్షించి దాని ద్వారా ప్రార్థించుడి. అది సత్యమైన యెడల దానిని విశ్వసించుడి. ఈ చివరి కాలపు ప్రవక్తయైన వర్తమానికుడు వచ్చి, వెళ్లిపోయి ఉండిన యెడల ఇప్పటికే కాలము ఎంత గతించి పోయినది? 1933 వ. సం॥లో దేవుడు 7 ముఖ్య కార్యములను గురించి దర్శనములిచ్చాడు. యేసు క్రీస్తు మరలా వచ్చు లోపల అవి నెరవేరవలసి యున్నవి. క్లుప్తముగా వాటిని చెప్ప వలెనన్న 1. మొదటిగా ఆయన ఇటలీ దేశపు నిరంకుశాధికారి యైన ''ముస్సోలిని'' అను అధిపతి ఇతియోపియా దేశముపై దండెత్తుచు, దానిని కైవశము చేసికొనును. అయితే అతని అంతము సిగ్గుకరముగా తన సొంత ప్రజలే అతనిని నెట్టి వేయుదురనెను. 2. రెండవదిగా ''అడాల్ఫ్ హిట్లర్'' అను పేరు గల ఒక ఆస్ట్రియన్ యువకుడు జర్మనీలో శక్తిని పొంది ప్రపంచమును యుద్ధములో

నడిపించునని అయితే జర్మనీ దేశము ఓడిపోయి చివరకు హిట్లర్ ఒక భయంకర ముగింపునకు వచ్చుననెను. 3. తన మూడవ దర్శనములో ఆయన మూడు "ఇజము"లు (ISM'S) ప్రపంచములో వచ్చుట చూచెను. 1. ఫాసిజమ్ 2. నాసిజమ్ 3. కమ్యూనిజమ్. అయితే ఆ మొదటి రెండును మూడవదైన కమ్యూనిజములో కలసి పోవును. 4. నాల్గవదిగా శాస్త్రీయముగా వచ్చు భయంకర ముందడుగులో రెండవ ప్రపంచ యుద్ధము వెంటాడుటను చూచెను. 5. ఐదవ దర్శనములో ఈ ప్రపంచపు అవినీతిని చూచెను. అది అధికముగా స్త్రీలలో ఏర్పడెను. స్త్రీ తన తల వెంట్రుకలను కత్తిరించుకొని, సిగరెట్లు త్రాగుచు మధు పానీయములను త్రాగుచూ పురుషుల దుస్తులు ధరించి అసహ్యామైన దేహము కనబడు బట్టలు ధరించి యుండిరి. (జ్ఞాపకము చేసికొనుడి: ఈ ఐదు కార్యము అవి జరుగక ముందు 1955 లో చూపబడినవి) 6. ఆరవదిగా అందమైనది అయితే క్రూరురాలైన స్త్రీ అమెరికా దేశములో పైకి వచ్చుటను చూచెను. ఆ స్త్రీ తన అధికారముతో దేశమును కదిలించినది. (సహో. బ్రానము ఈ దర్శనము చూచినప్పుడు ఆ స్త్రీ రోమను కాథలిక్ సంఘమని తలంచెను. కాని అది కాదు) 7. చివరిగా ఒక భయంకర ప్రేలుడును వినెను. దానిని చూచుటకు తిరిగి చూడగా అమెరికా దేశము శిథిలములుగా మిగిలిపోయినది. కనుచూపు దూరము జీవరాశి అనునది లేదు. కేవలము శిథిలమై పోయిన స్తంభములు, చెదరిపోయిన కట్టడములు పొగతో నిండి పోయినది. అంతట ఆ దర్శనము మరుగై పోయినది.

అప్పుడు సహో. బ్రానమ్ ఇలా చెప్పెను. మనమిక్కడే ఉన్నాము. స్నేహితులారా మనము చివరిలో ఉన్నాము. త్వరలో కాలము ముగించననై యున్నది. లక్షల కొలదిగా తమ జీవములను పోగొట్టుకొందురు. ఈనాడు అనేకులు రక్షించబడి యున్నామని నమ్ము వారందరు ఈ యుగమునకు ఆహారముగా ఉన్నారు. మనము చివరి ఘడియలో ఉన్నాము. సర్వశక్తుని కృప వలన, ఆయన సహాయముతో మనము ఆయన ప్రజలతో త్వరలో కనబడబోవు క్రీస్తును చూచునట్లు మాట్లాడు చున్నాము. "సహో. బ్రానము అది ఎంత కాలమగును?" బహుశా ఇరువది సంవత్సరములు కావచ్చును. లేక ఏబది సంవత్సరములు కావచ్చును. లేక నూరు సంవత్సరములు కావచ్చును, అది నాకు తెలియదు. ఈ ఉదయ కాలము ఏర్పడ

వచ్చును. ఈ రాత్రి వరకు ఉండవచ్చు. అది నాకు తెలియదు . . . అందువలన మీతో చెప్పునదేమనగా నేను మాట్లాడునది ప్రభువు నామములో మాట్లాడు చున్నానని జ్ఞాపకము చేసికొనుడి. అది ఎప్పుడు సంభవించునో తెలియదు, కావున సిద్ధముగా ఉండుడి. దానిని మీరు తలంచునప్పటికే ఆలస్యమై పోయినదా?

అది నిజమే. ఇది ఆటలాడు సమయము కాదు. మనము మరణ వేదనలో ఉన్నాము (లూక 11:31-32) సహో॥ బ్రానము చెప్పినట్లు "దేవుడు ఈ పాపపు ప్రపంచమును బ్రద్దలు చేయనై యున్నాడు. ఈ భయంకర కదలింపు నుండి తప్పించుకొన వలయునని ప్రభువైన యేసు నందు మాత్రమే దాగి యుండవలసి యున్నది. దేవుని కృప ఇంకనూ నిలచి యుండగా యేసు క్రీస్తులో మీ జీవములను దాచుకొనుడని మిమ్ము వేడుకొనుచున్నాను. ఆయన నమ్మకమైన కాపరిగా మిమ్ము రక్షించును. మిమ్ములను గురించి చింతించును, మిమ్మును నిరపరాధులుగా గొప్ప సంతోషముతో మహిమలో సమర్పించును.

* * *

**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*

*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260